# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 26.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 141 || వెల (Price) రూ.6.50 | దశమి

శనివారం, సూర్యోదయం: 6-12, సూర్యాస్తమయం: 5-47. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: దశమి తెల్లవారుజామున 5-24 వరకు. నక్షత్రం: ఆశ్లేష ఉదయం 9-46 వరకు, తదుపరి మఖ. వర్జ్యం: రాత్రి 11-04 నుంచి రాత్రి 12-52 వరకు. రాహుకాలం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-33 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-13 నుంచి ఉదయం 7-45 వరకు. అమృతకాలం: ఉదయం 8-01 నుంచి ఉదయం 9-45 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## పద్మశ్రీ కనకరాజు ఇక లేరు



ఆదివాసీ సంస్కృతి సేవలకు 2021లో అవార్డు

నేడు అంత్యక్రియలు

కేసీఆర్ సంతాపం

› 11

## రాష్ట్ర రోడ్లపై టోల్?



30 వేల కోట్ల సమీకరణే లక్ష్యం

3 మార్గాల్లో మెట్రో పొడిగింపు

నేడు క్యాబినెట్ భేటీలో చర్చించే అవకాశం

› 10






# సర్కారుపై శిగమూగిన తెలంగాణ

## ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు.. రేవంత్ ప్రభుత్వంపై పెల్లుబికిన జనాగ్రహం




బ్యాక్‌లాగ్ పోస్టులను అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో గురుకుల టీచర్స్ అభ్యర్థులు ధర్నాకు దిగారు. మెరిట్ ప్రకారం అర్హులతో పోస్టులు భర్తీ చేయాలని నినాదాలు చేశారు.




ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలంటూ సచివాలయం ముందు ఆందోళన చేస్తున్న కానిస్టేబుళ్ల భార్యలను లాక్కెళ్తున్న పోలీసులు




తేమ పేరిట పత్తి కొనుగోళ్లను నిరాకరించవద్దని ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్ వద్ద కలెక్టర్ రాజర్షి షాను అడ్డుకొని పత్తి కొనుగోలు చేయాలని కాళ్లు మొక్కుతున్న రైతు

- ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్‌పై చౌటుప్పల్‌లో ధర్నా.. ఆదిలాబాద్‌లో కలెక్టర్ కాళ్లు పట్టుకున్న పత్తి రైతు
- మాఫీ, రైతుభరోసా కోసం దద్దరిల్లిన గద్వాల.. రాజధానిలో కానిస్టేబుళ్ల భార్యల ఆందోళన ఉద్రిక్తం
- బ్యాక్‌లాగ్ పోస్టుల కోసం గురుకుల అభ్యర్థులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థుల ఆందోళన
- నస్కల్ నుంచి వెళ్లే గూడ్స్ రైల్వేలైన్‌కు భూములిచ్చేది లేదని హనుమకొండ జిల్లాలో రోడ్డెక్కిన రైతులు

ఫార్మా కంపెనీల ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి ఇలాకా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచెర్లలో శుక్రవారం నిర్వహించిన అభిప్రాయ సేకరణ రణరంగంగా మారింది. మరోవైపు ట్రిపుల్ ఆర్ కొత్త అలైన్‌మెంట్ నిర్వాసితులు యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ 65వ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. గూడ్స్ రైల్వే లైన్ కోసం భూములిచ్చేది లేదని హనుమకొండ జిల్లా ధర్మసాగర్‌లో రైతులు ధర్నా చేశారు. పంట నష్ట పరిహారం కోసం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో రైతులు ధర్నాకు దిగారు. రుణమాఫీ, రైతుభరోసా కోసం గద్వాల కలెక్టరేట్ ఎదుట అన్నదాతలు ధర్నాతో హోరెత్తించారు. సెలవులు ఇవ్వకుండా తమ భర్తలతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని కొండాపూర్ 8వ బెటాలియన్ పోలీస్ సిబ్బంది భార్యలు తమ పిల్లలతో కలిసి ఆందోళనకు దిగారు. › 4, 5

### బిగ్ బ్రదర్స్‌తో సెటిల్ చేస్కోండి

500 కోట్ల విలువైన 26 ఎకరాల భూమి కబ్జా

మైనంపల్లిని, బిగ్‌బ్రదర్స్‌ను కలవాలని సీపీ సలహా!

మీడియా ఎదుట పలువురు బాధితుల ఆవేదన › 11

# రేవంత్ బంటును తరిమిన రైతులు

సీఎం ఇలాకా కొడంగల్‌లో దంగల్

'ఫార్మా' బాధిత అన్నదాతల యుద్ధభేరి



కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా దురుసుగా మాట్లాడి పంచాయతీ ఆఫీసులో దాక్కున్న కాంగ్రెస్ నేత శేఖర్‌పై దాడికి యత్నిస్తున్న వారిని నిలువరిస్తున్న పోలీసులు (ఇన్‌సెట్) సీఎం రేవంత్‌తో శేఖర్

- భూములు తీసుకోవద్దని రేవంత్ అనుచరుడికి గిరిజనుల విన్నపం
- ఇవ్వకుంటే సర్కారే గుంజుకుంటుందని శేఖర్ దురుసు వ్యాఖ్యలు
- కారులోంచి దించి మరీ కర్రలతో దాడిచేసిన మహిళలు, రైతులు
- ప్రాణభయంతో పంచాయతీ ఆఫీసులోకి పరుగు తీసిన శేఖర్
- పోలీసుల రక్షణలో 5 గంటలు గదిలోనే కాంగ్రెస్ మండలాధ్యక్షుడు
- తలుపుల ధ్వంసానికి యత్నం.. రంగంలోకి అదనపు కలెక్టర్, ఎస్పీ
- రైతుల దెబ్బకు లగచర్లలో ఆగిపోయిన ప్రజాభిప్రాయ సేకరణ

కొడంగల్, అక్టోబర్ 25: అది సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం.. సీఎంకు అత్యంత సన్నిహితుడైన కాంగ్రెస్ నేత.. అందునా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు.. ఫార్మా కంపెనీల ఏర్పాటుకు తమ భూములు తీసుకోవద్దంటూ వేడుకున్న గిరిజన రైతుల ముందు అధికార దర్పాన్ని ప్రదర్శించాడు..'మీరు ఇవ్వకున్నా ప్రభుత్వం గుంజుకుంటుంది'అని బెదిరిస్తూ దుర్భాషలాడాడు. దీంతో కడుపు మండిన గిరిజన రైతులు కన్నెర్ర జేశారు. గిరిజన మహిళలు చెంగులు చెక్కి కర్రలతో సదరు కాంగ్రెస్ నేతను ఉరికించి కొట్టారు. అతడి కారును ధ్వంసం చేయడంతో పాటు అందులోంచి దించి రెండు చెంపలు ఛెల్లుమనిపించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని రోటిబండతండలో › 5వ పేజీలో

### గ్రూప్-1లో కాపీయింగ్

ఇబ్రహీంపట్నం సీవీఆర్ కాలేజీలో ఘటన

చేతిపై ఆన్సర్లతో వచ్చిన మహిళా అభ్యర్థి

తదుపరి పరీక్షలు రాయకుండా డీబార్ › 11


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 72 | 115 | 199 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 137 | 226 |

Conditions Apply

Issued in the interest of consumers


# లైడిటెక్టర్ టెస్ట్‌కు వచ్చే దమ్ముందా రేవంత్

- ఫోన్ ట్యాపింగ్‌పై కెమెరాల ముందు చర్చిద్దాం
- మంత్రుల ఫోన్లు, మా ఫోన్లు ట్యాప్ చేస్తున్నరు అది నిజమా? కాదా? చెప్పాలి › 3
- 50 లక్షలతో దొరికినోళ్లను ఏమనాలి?
- 300 రోజులైనా గాల్లో కాంగ్రెస్ గ్యారెంటీలు
- ఆయారాం గయారాం సంస్కృతి కాంగ్రెస్‌దే
- ప్రజల మనసును తిరిగి గెలుచుకుంటాం
- తెలంగాణ భవిష్యత్తు కోసమే కేసీఆర్ ఆరాటం
- ఏబీపీ న్యూస్ సదరన్ సమ్మిట్‌లో కేటీఆర్

### తుస్సు బాంబులు నన్నేం చేస్తయ్!

ఒరిజినల్ బాంబులకే భయపడలేదు › 3

చావుకైనా తెగించి కొట్లాడుతాం..ఎన్నికేసులు పెడతారో పెట్టుకోండి..

మేమొచ్చాక మిత్తితో సహా తిరిగిస్తం: కేటీఆర్ ఫైర్



### సురేఖ వ్యాఖ్యలు జుగుప్సాకరం

ఇకపై కేటీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయొద్దు

మీడియా ఆ వ్యాఖ్యలను తక్షణమే తొలగించాలి

పరువు నష్టం కేసులో సిటీ సివిల్ కోర్టు ఆదేశం › 11


